| **Headline:** NSE, Andhra Pradesh govt sign MoU | |
|---|---|
| **Source:** Vaartha | **Date:** 28 June 2017 |

# ఎంఎస్ఎమ్ఈల నిధుల సమీకరణకు తోడ్పాటు

## -ఎన్ఎస్ఈతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం..

విజయవాడ, జూన్28 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్‌లోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల( ఎంఎస్ఎమ్ఈ)కు నిధుల సమీకరణ విషయంలో తోడ్పాటును అందించే నిమిత్తం నేషనల్ స్టాక్ ఎక్స్ంజీ(ఎన్ఎస్ఈ)తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందంలో భాగంగా ఎకే ్చంజ్‌లోని ఎస్ఎమ్ఈ ప్లాట్‌ఫాంపై నమోదయ్యేందుకు ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం చేయముతనివ్వనుంది. ఈ సంస్థతో పెట్టుబడులు పెట్టేందుకు మదుపర్లను ప్రోత్సహించడంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఓ నిధిని కూడా ఏర్పాటు చేస్తుందని ఎన్ఎస్ఈ ఒ ప్రకటనలో తెలిపింది. అంతర్జాతీయ ఎంఎస్ఎమ్ఈ దినోత్సవం సందర్భంగా విజయవాడలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఎగుమతుల ప్రోత్సహ కమిషనర్ సిద్ధార్థ జైన్, ఎన్ఎస్ఈ ముఖ్యవ్యాపార అభివృద్ధి అధికారి రవి వారణాసి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసారు.